LVPEI
So that all may see

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఆగస్టు 2018

## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)




ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ జూలై 4-8 తేదీలలో నిర్వహించిన ఇంజనీరింగ్ ది ఐ హాకథాన్ (ఈటీఈ6) 6వ సంచికలో బహుళ విభాగాలనుంచి వచ్చిన 65మంది ఔత్సాహికులు నేత్ర సంరక్షణలో ప్రస్తుతమున్న అత్యవసర మరియు భవిష్యత్తులో రాగల సమస్యల పరిష్కారాలకై పనిచేసారు. ఎల్విపిఇఐ వైద్య మరియు పరిశోధనా ఫాకల్టీతో మేధోమథన సెషన్లద్వారా విద్యార్థులకు 15 ప్రత్యేక సమస్యా ప్రకటనలను ఇవ్వడం జరిగింది. డా సుభద్రా జలాలీ సలహాదారుగా ప్రసవతేదీకన్నా ముందే పుట్టిన శిశువులలో రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (ఆర్వోపి) నిర్ధారణ చేయడానికి ఎండోస్కోప్ రూపొందించే ఒక వినూత్నమైన ఆలోచన ఇందులో విజేతగా నిలిచారు.



ఐ ఆన్ ది ఫ్యూచర్ 2018 బాల్య శుక్లాన్ని అర్థంచేసుకోవడాన్ని సులభతరం చేయడంపై దృష్టి కేంద్రీకరించింది. ఇది జూలై 1వ తేదీన భువనేశ్వర్ ప్రాంగణంలో జరిగింది. ఎల్విపిఇఐ వ్యవస్థ అంతటినుంచి పాల్గొన్న ఈ కార్యక్రమంలో భారతదేశమంతటినుంచీ 30మంది పాల్గొన్నారు.



భువనేశ్వర్‌లోని మిరియం హైమన్ చిల్డ్రన్స్ ఐ కేర్ సెంటర్ (ఎంహెచ్ సిఈసిసి) 10వ వార్షికోత్సవ సందర్భంగా జూలై 3వ తేదీన తొమ్మిదవ సి ఎస్ శ్యామలా భాస్కరన్ ఎండోమెంట్ ప్రసంగాన్ని యూనివర్సిటీ ఆఫ్ పిట్స్‌బర్గ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌లో ఆఫ్తల్మాలజీ ప్రొఫెసర్ కెన్ నిశ్చల్ వెలువరించారు. ఆయన 'కాంజినీటల్ కార్నియల్ ఒపేసిటీ: ఎ ట్వెంటీ ఇయర్ జర్నీ' గురించి మాట్లాడారు.



ఆఫ్తాల్మిక్ నర్సింగ్ అసిస్టెంట్లకు (ఓఎన్ఎలు) ఒక పునశ్చరణ కోర్సు జూలై 8వ తేదీ భువనేశ్వర్‌లో నిర్వహించబడింది. దీనికి రామన్ & వెల్ ప్రై.లి. కు చెందిన మరియు అతిథి ఉపన్యాసకులైన అజయ్ పట్నాయక్ మద్దతునిచ్చారు.



హైదరాబాద్ జీవీకే-ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఈఎంఆర్ఐ)లో వ్యవస్థ అంతటిలో ఎంపికచేసిన డాక్టర్లు, సీనియర్ నర్సులు, మరియు టెక్నీషియన్ల బృందానికి జూన్ 30-జూలై 1వ తేదీల మధ్య పీడియాట్రిక్ అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ (పిఎఎల్ఎస్) శిక్షణ నిర్వహించబడింది.



డా సుభద్రా జలాలీ రాయ్‌పూర్ ఎంజిఎం ఐ ఇన్‌స్టిట్యూట్‌లో జూలై 21-22 తేదీలలో నిర్వహించిన ఐఆర్వోపి (ఇండియన్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ) సొసైటీ 3వ వార్షిక సమావేశంలో ఒక సలహాదారుగా వ్యవహరించారు. ఈ సమావేశంలో డా తాపస్ రంజన్ పధి మరియు డా భావిక్ పంచాల్ కూడా పాల్గొన్నారు.




లైబీరియన్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అండ్ సర్జన్స్ (ఎల్‌సిపిఎస్) భాగస్వామ్యంతో ఎల్విపిఇఐ జూలై 27వ తేదీన లైబీరియా ఆరోగ్య మంత్రిత్వశాఖలో ప్రణాళిక & పరిశోధనల ఉపమంత్రి శ్రీ వైఫీ తులే సమక్షంలో లైబీరియన్ రెసిడెన్సీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్‌సిపిఎస్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మరియు ఫాకల్టీ, జాన్ ఎఫ్ కెన్నడీ మెడికల్ సెంటర్, లయన్స్ క్లబ్ ఇంటర్‌నేషనల్, సైట్‌సేవర్స్ ఇంటర్‌నేషనల్ సంస్థలనుంచి ఉన్నతాధికారులు మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేరిన మొదటి ముగ్గురు రెసిడెంట్లు ఎల్టన్ బోలీ, యూనిటీ డోకీఫాన్ మరియు జార్జ్ బోర్న్ గువోయ్.

## నివాళులు

### శామ్ బాలసుందరం

(మార్చి 6, 1953 – జూలై 22, 2018)



ప్రియమైన శామ్, మీరు లేని వెలితి తీర్చలేనిది.

ఆయన దయార్ద్రమైన చిరునవ్వు, హాస్యం, స్పష్టమైన ఈ-మెయిల్స్, జీవితంపట్ల అనుకూల వైఖరి, సైట్‌సేవర్స్‌లో ప్రతిధ్వనించే గొంతు, విలక్షణమైన నల్లటోపీ, మొనోకల్ నుంచి మొబైల్ ఫోను తెరను చూడటం... అన్నింటికీ దూరమవుతున్నాము. సంస్థకు ఆయన అంకితం చేసిన నిస్వార్థ సేవ, ఆయన స్పృశించిన అనేక జీవితాలను మాటలలో వ్యక్తపరచలేము. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన చేరుకున్నచోట హర్షోల్లాసాలను పంచడం కొనసాగించాలని కోరుకుంటున్నాము.

## గౌరవాలు & పురస్కారాలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అంధత్వ నివారణకై డబ్ల్యూహెచ్‌వో సహకార కేంద్రంగా మరొక నాలుగు సంవత్సరాల కాలానికి ఎల్విపిఇఐని పునఃనిర్ధారించింది. ఈ పొడిగింపుతో రెండు సంస్థల భాగస్వామ్యకాలం రెండు దశాబ్దాలకు చేరువవుతున్నది. అంధత్వ నివారణా రంగంలో తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ హోదా ఉన్న ఏకైక ఆరోగ్య సంరక్షణా సంస్థ ఎల్విపిఇఐ; ప్రపంచమంతటిలో ఉన్న ఎనిమిది కేంద్రాలలో ఒకటి.

యునైటెడ్ కింగ్‌డమ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ బ్రాడ్‌ఫోర్డ్ జూలై 19వ తేదీన తమ స్నాతకోత్సవంలో డా గుళ్ళపల్లి ఎన్ రావుకు 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ పట్టాను ప్రదానం చేసారు. ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ మెల్బోర్న్ మరియు యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ మరియు భారతదేశంలోని డా ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌నుంచి ఇంతకుముందు డాక్టర్ రావు ఇటువంటి గౌరవాలను పొందారు.

డా జయ్‌కుమార్ ఛబ్లానీని

- అమెరికన్ జర్నల్ ఆఫ్ ఆఫ్తల్మాలజీ సంపాదకవర్గం
- ఏషియా-పసిఫిక్ ఆక్యులర్ ఇమేజింగ్ సొసైటీ (ఎపివోఐఎస్) కౌన్సిల్

లో చేరమని ఆహ్వానించారు.

డా శుభ్రత చక్రబర్తి వరల్డ్ గ్లకోమా అసోసియేషన్ కమ్యూనికేషన్ అండ్ టెక్నాలజీ కమిటీ అధ్యక్షులుగా నియమించబడ్డారు. గతంలో ఆయన 12 సంవత్సరాలు ఆ సంస్థ అసోసియేట్ అడ్వైజరీ బోర్డుకు సహ అధ్యక్షులుగా వ్యవహరించారు.

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు


మధురైలో జూలై 7-8 తేదీలలో ఈక్విటబుల్ హెల్త్ యాక్సెస్ కన్సార్టియంపై నిర్వహించిన సదస్సులో ఎల్విపిఇఐ ఒక నాయకత్వ భూమికను పోషించింది. డా గుళ్ళపల్లి ఎన్ రావు మరియు డా జి చంద్రశేఖర్ వరుసక్రమంలో 'వే ఫార్వర్డ్' మరియు 'వోపెన్ ఎజండా' అంశాలపై సెషన్లకు అధ్యక్షత వహించారు.



భుబనేశ్వర్‌లో ప్రత్యేక అవసరాలున్న పిల్లలకొరకు పనిచేసే ఒక సంస్థ 'ఓపెన్ లెర్నింగ్ సిస్టం'లో జూలై 11-13 తేదీలలో దాదాపు 140మంది పిల్లలకు ఒక కంటిపరీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు.



కొండాపూర్ కేంద్ర మద్దతుదారు, బహ్రెయిన్ రాజ్యానికి చెందిన శ్రీ ఖలీఫా అల్ ఖలీఫా జూలై 22వ తేదీన కేంద్రాన్ని సందర్శించి ఒక ఫలకాన్ని ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణా బాలికల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ఉచిత కళ్ళద్దాలు మరియు బహుమతుల సంచులను కూడా ఆయన పంచిపెట్టారు.



పశ్చిమ ఆఫ్రికా సైట్‌సేవర్స్ ఇంటర్నేషనల్‌కు చెందిన, సెనెగల్, సియెరా లియోన్ మరియు లైబీరియానుంచి వచ్చిన ఆప్తల్మాలజిస్టులు, ఆప్తాల్మిక్ నర్సులు మరియు ప్రోగ్రాం మేనేజర్ల ఒక బృందం ఎల్విపిఇఐలో నేత్ర ఆరోగ్య నిర్వహణపై ఒక క్రాష్‌కోర్సు హాజరయ్యారు.

హరిందర్ సిద్ధు, భారతదేశంలో ఆస్ట్రేలియా హై కమీషనర్ మరియు సూసన్ గ్రీన్, చెన్నైలో కాన్సుల్ జనరల్, జూలై7వ తేదీన సంస్థను సందర్శించారు.


డా ఆద్రే రుస్తోవ్, డైరెక్టర్ ఆఫ్ కార్నియా, కాటరాక్ట్ అండ్ రిఫ్రాక్టివ్ సర్జరీ, నార్త్‌వెస్ట్ ఐ సర్జన్స్; మెడికల్ డైరెక్టర్, సైట్‌లైఫ్, సియాటెల్, యూఎస్ఏ, జూలై 4-5 తేదీలలో సంస్థను సందర్శించారు.

ప్రొఫెసర్ గూలెర్మో ఆమెస్కువా, బాస్కం పాల్మర్ ఐ ఇన్‌స్టిట్యూట్, మయామీ, యూఎస్ఏ; సిసీలియా లెవినె మరియు లాన్స్ లెవినె, ఆంత్రప్రన్యూర్, ఎల్ పసో, టెక్సాస్, యూఎస్ఏ, జూలై 23-24 తేదీలలో సంస్థను సందర్శించారు.

## ప్రారంభోత్సవాలు



ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా గూడవల్లిలోని ద్వితీయశ్రేణి కేంద్రం డా కొమ్మారెడ్డి రాజా రామమోహనరావు ఐ సెంటర్లో జూలై 17వ తేదీన ఒక అదనపు అంతస్తు ప్రారంభించబడింది. 2400 చదరపు అడుగులున్న ఈ అదనపు అంతస్తు నిర్మాణానికి మద్దతును గుంటూరు వాస్తవ్యులు, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి శ్రీ కోడూరి వెంకటేశ్వరరావు కుటుంబం ఆయన దివంగత సతీమణి శ్రీమతి కోడూరి సావిత్రి స్మృతిలో అందజేశారు.



యూనివర్సల్ ఇమేజ్ కాప్చ్యూరింగ్ సాఫ్ట్‌వేర్ (యూఐసిఎస్)తో మొట్టమొదట అంతర్గతంగా రూపొందించిన స్లిట్ లాంప్ కెమెరా వ్యవస్థను హైదరాబాద్ ప్రాంగణంలోని గ్లకోమా ఔట్-పేషంట్ క్లినిక్‌లో జూలై 2వ తేదీన స్థాపించారు. ఇది వైద్య సంబంధిత సమాచారాన్ని ఖచ్చితంగా డాక్యుమెంటేషన్ చేయడంలో సహాయపడటమేకాక, వైద్యులకు నిర్ణయం తీసుకోవడంలో మద్దతు వ్యవస్థను రూపొందించడంతోపాటు, రోగనిర్ధారణ చిత్రాల డేటాబేస్ నిర్మాణంలో కూడా సహకరిస్తుంది.



భుబనేశ్వర్ మిథు తుల్సి ఛన్రాయ్ ప్రాంగణం 12వ వార్షికోత్సవం రోజున కిషోర్పురియా రెసిడెంట్ క్లినిక్ ప్రారంభించబడింది. కిషోర్పురియా కుటుంబం మద్దతునిస్తున్న ఈ క్లినిక్ రెసిడెంట్లు మరియు విద్యార్థుల శిక్షణను సులభతరం చేస్తుంది.

## వార్షికోత్సవాలు

- 11వ వార్షికోత్సవం – స్వర్ణ భారత్ ఐ సెంటర్, వెంకటాచలం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; 1 జూలై
- 10వ వార్షికోత్సవం – మిరియం హైమన్ చిల్డ్రన్స్ ఐ కేర్ సెంటర్, భుబనేశ్వర్; 3 జూలై
- 12వ వార్షికోత్సవం – జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్టణం, ఆంధ్రప్రదేశ్; 7 జూలై
- 1వ వార్షికోత్సవం – రాయదుర్గ విజన్ సెంటర్, అనంతపూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్; 10 జూలై
- 12వ వార్షికోత్సవం – చిన్న గంజాం విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 12 జూలై
- 5వ వార్షికోత్సవం – కొయ్యలగూడెం విజన్ సెంటర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్; 21 జూలై
- 12వ వార్షికోత్సవం – బల్లికురవ విజన్ సెంటర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 22 జూలై
- 1వ వార్షికోత్సవం – పొన్నవరం విజన్ సెంటర్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్; 26 జూలై

## గౌరవాలు & పురస్కారాలు

ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఇచ్చే 'గ్రీన్ అవార్డ్స్ - 2017' పురస్కారాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు విశాఖపట్నం జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణానికి బహూకరించారు.



జూలై 26-29 తేదీలలో జరిగిన ఇండియన్ సొసైటీ ఆఫ్ అనెస్థీసియాలజిస్ట్స్ 4వ తెలంగాణా రాష్ట్ర సమావేశంలో డా ప్రార్థనా వీరబతుల యువ అనెస్థటిస్ట్ పురస్కారాన్ని అందుకున్నారు.



ఒడిషా సంబల్పూర్‌లో జరిగిన మెడికల్ రెటీనా యూవైటిస్ సిఎంఈలో ఆహ్వానిత ఉపన్యాసకర్తగా డా తపస్ రంజన్ పధి "రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ: ఆర్ వి అవేర్ ఇనఫ్" అనే అంశంపై ప్రసంగించారు.




జూన్ 30వ తేదీన ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ బెంగళూరు చాప్టర్ సమావేశంలో రామం ఆత్మకూరి కీలకోపన్యాసాన్ని వెలువరించారు. సమాజంలో నేత్ర సంరక్షణా సేవలను అందించడానికి ఎల్విపిఇఐలో ఉపయోగిస్తున్న వినూత్న సాంకేతికతను సూచిస్తూ "టాబ్ టు డ్రోన్ టు ఎఐ" అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

ఎల్విపిఇఐ పూర్వ విద్యార్థి డా క్షితిజ్ కుమార్ జూలై 14-15 తేదీలలో జరిగిన ఆప్తల్మలాజికల్ సొసైటీ ఆఫ్ వెస్ట్ బెంగాల్ ప్లాటినం జూబిలీ వేడుకలలో ఉత్తమ పేపర్ పురస్కారాన్ని అందుకున్నారు.

### ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ


కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org